క్లుప్తంగా

పర్యావరణాన్ని కాపాడుకోవాలి



మొక్కలు నాటుతున్న జడ్జీలు రాధికా జైస్వాల్, అజయ్‌కుమార్ జాదవ్, ప్రవీణ్‌కుమార్, సీఐలు

వేములవాడ: పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని జడ్జి రాధికా జైస్వాల్ కోరారు. వేములవాడ కోర్టు ఆవరణలో జడ్జీలు అజయ్‌కుమార్ జాదవ్, ప్రవీణ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గౌరు రాజిరెడ్డి, విక్రాంత్, సీఐలు వీరప్రసాద్, ఎం.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీఎంఎస్ ఎస్సై శ్రవణ్, పీసీ మధు, కోర్టు సూపరింటెండెంట్ అంజయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



సిరిసిల్ల అర్బన్: ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, స్కావెంజర్ల పెండింగ్ వేతనాలు సెప్టెంబర్ 5లోగా చెల్లించాలని, లేకపోతే సమ్మెకు వెళ్తామని స్వీపర్స్, స్కావెంజర్స్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ కోరారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, స్కావెంజర్స్ పెండింగ్ వేతనాలు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాల ద్వారా జమ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, స్కావెంజర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.వెంకటేశ్, మహేశ్, పర్శరాములు, లావణ్య, భవాని, రజిత, శంకరవ్వ, నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చూపాలి



మాట్లాడుతున్న ఎంఈవో రాజునాయక్

తంగళ్లపల్లి: క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని ఎంఈవో రాజునాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడాకారులను శుక్రవారం ఎంపికచేశారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ.. గ్రామీణస్థాయి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బోయినపల్లి: విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో బీమా జయశీల పేర్కొన్నారు. మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను విలాసాగర్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. మొదటి రోజు వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రావణ్‌కుమార్, హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సనుగుల సొసైటీకి యూరియా బస్తాలు

సాక్షి స్పందన

చందుర్తి: మండలంలోని సనుగుల సింగిల్‌విండో కార్యాలయానికి శుక్రవారం అధికారులు 200 యూరియా బస్తాలు సరఫరా చేశారు. రైతులకు 'తప్పని యూరియా కష్టాలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. 200 బస్తాలు సరఫరా చేసినా ఇంతకుముందే 170 మందికి టోకెన్లు ఇచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి మాత్రం సనుగుల సొసైటీకి 12న 900 బస్తాలు సరఫరా చేస్తామని ప్రకటించి పదిరోజులు గడిచినా ఇప్పటివరకు 450 బస్తాలే సరఫరా చేశారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా 900 బస్తాలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ హైస్కూల్‌లో ఏడేళ్లపాటు ఉపాధ్యాయుడిగా సేవలందించి పదోన్నతిపై వెళ్తున్న వెంకటరమణకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పీజీహెచ్ఎంగా వెంకటాపూర్‌కు వెళ్తున్న వెంకటరమణను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

మండప నిర్వాహకులకు అవగాహన

రుద్రంగి: మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేశ్ నవరాత్రోత్సవాలు నిర్వహించుకోవాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌కు మోక్షమెప్పుడో?

- కొడుముంజ నుంచి నందికమాన్ రోడ్డులో వాహనదారుల ఇక్కట్లు
- నిత్యం ప్రమాదాలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



సెంట్రల్ లైటింగ్ లేని వేములవాడ - సిరిసిల్ల ప్రధాన రహదారి

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న ఆలయానికి నిత్యం వాహనాల్లో భక్తులు తరలివస్తుంటారు. హైదరాబాద్, కామారెడ్డి, సిద్దిపేట ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు సిరిసిల్ల మీదుగా వేములవాడకు చేరుకుంటాయి. ఈ రహదారిలో ఎప్పుడు వాహనాల రద్దీ కనిపిస్తుంది. వేములవాడ ప్రాంత ప్రజలు నిత్యం వివిధ పనులపై సిరిసిల్లకు వెళ్తుంటారు. అలాగే వేములవాడ - సిరిసిల్ల ప్రధాన రహదారిలో రగుడు జంక్షన్ నుంచి నందికమాన్ వరకు నాలుగు వరుసల రహదారికి డివైడర్ ఏర్పాటు చేసి పూలమొక్కలు నాటారు. కానీ సెంట్రల్ లైటింగ్ మాత్రం ఏర్పాటు చేయలేదు. రాత్రిపూట చీమ్మ చీకట్లో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది.

రోడ్డు దాటాలంటే భయం..

వేములవాడ - సిరిసిల్ల ప్రధాన రహదారిలోని నందికమాన్ నుంచి రగుడు జంక్షన్ వరకు నిత్యం రాత్రి పగలు వాహనాల రద్దీ ఉంటుంది. రాత్రిపూట ద్విచక్రవాహనాలకు రోడ్డు కనిపించకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే గుర్రవానిపల్లి, చీర్లవంచ, అగ్రహారం, చంద్రగిరి గ్రామాలు రోడ్డును ఆనుకుని ఉండటంతో ప్రజలు రాత్రిపూట రోడ్డు దాటాలంటే భయంగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కొడుముంజ శివారు వరకు..

వేములవాడ నందికమాన్ నుంచి కొడుముంజ శివారువరకు నాలుగు వరుసల రహదారి ఏర్పాటు చేశారు. కానీ కరీంనగర్ రహదారిలో కొడుముంజ శివారువరకు డబుల్‌రోడ్డు ఉంది. అక్కడి నుంచి నందికమాన్ వరకు నాలుగు వరుసల రహదారి ఉంది. డబుల్‌రోడ్డు చివరి నుంచి నాలుగు వరుసల రహదారి రాత్రిపూట కనిపించకపోవడంతో వాహనదారులు డివైడర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు కొడుముంజ శివారు నుంచి నందికమాన్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రాత్రిపూట అంధకారం



వేములవాడ నందికమాన్ నుంచి సిరిసిల్ల రగుడు జంక్షన్ వరకు రాత్రిపూట అంధకారం నెలకొంటుంది. రాత్రిపూట వాహనాల రద్దీతో ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే భయంగా ఉంది. అధికారులు డివైడర్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. - కోరె రవి, నందికమాన్

రోడ్డు దాటాలంటే భయంగా ఉంది



కొడుముంజ నుంచి నందికమాన్ వరకు సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో రాత్రిపూట ఇబ్బందిగా మారింది. రాత్రిపూట రోడ్డు దాటాలంటే జంకుతున్నాం. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తప్పుతాయి. - విక్కుర్తి సాయి వైభవ్.. కొడుముంజ

కాంగ్రెస్ నిర్వాకంతోనే యూరియా కొరత

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



మాట్లాడుతున్న రెడ్డబోయిన గోపి

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విమర్శించారు. సిరిసిల్లలోని తన నివాసంలో శుక్రవారం ప్రెస్‌మీట్లో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల అనాలోచిత విధానాలతో ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వాలు రైతుల అవసరాలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రైతులకు ఎంత అవసరమో కేంద్రానికి నివేదిక పంపితే, కేంద్రం అంతే పరిమాణంలో పంపించేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, గతేడాది రబీ సీజన్‌లో 12.47 లక్షల మెట్రిక్ టన్నులు అందిందన్నారు. అప్పటి 2.67 లక్షల మిగులు యూరియా ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. గత సీజన్ కంటే 80-90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా అవసరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయకపోవడమే రైతుల ఇబ్బందులకు కారణమన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బర్కం వెంకటలక్ష్మి, శీలం రాజు, రేపాక రామచంద్రం, మిర్యాల్‌కార్ బాలాజీ, కోడె రమేష్, క్రాంతి కుమార్, విజయేందర్, పరమేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో వ్యాపార సంస్థలు బంద్



సిరిసిల్ల టౌన్ : బంద్ పాటించిన స్వర్ణకారులు



ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ముందు వ్యాపారుల నిరసన

సిరిసిల్లటౌన్: జిల్లా పరిధిలోని రాజస్థాన్ మార్వాడీ వ్యాపారస్తులు, స్థానికేతరులు వ్యాపారాలు నిర్వహిస్తూ స్థానికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారంటూ పట్టణంలో వ్యాపారస్తులు శుక్రవారం ఒకరోజు బంద్ పాటించారు. పట్టణ పరిధిలోని స్థానిక స్వర్ణకారులు, ప్లంబింగ్, హార్డ్‌వేర్ దుకాణాల యజమానులు మాట్లాడారు. బంద్ నేపథ్యంలో ఆయా దుకాణాల వద్ద, నిరసన తెలిపారు. స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చెన్నోజు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి వెగ్గళం గోపి, మధు, ఎలక్ట్రికల్, శాని ట రీ, టైల్స్, స్టీల్, సిమెంట్, పెయింట్స్, ప్లంబింగ్, హా ర్డ్‌వేర్ సిరిసిల్ల పట్టణ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మార్వాడీలతో స్థానిక వ్యాపారులకు ప్రమాదం ఉందని, రాష్ట్రాన్ని వీడి వెళ్లాలని డిమాండ్ చేస్తూ వ్యాపారులు శుక్రవారం మండలంలో బంద్‌కు పిలుపునిచ్చారు. మండల స్వర్ణకారులతో పాటు హార్డ్‌వేర్, ఇతర వ్యాపారులు తమ దుకాణాలు మూసి ఉంచి బంద్ పాటించారు. కొత్త బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాయలం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ముందు మార్వాడీలు గోబ్యాక్ అంటూ నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు శ్రీగాథ రమేశ్, వంగల వసంత్‌కుమార్, స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు వంగల శ్రీనివాస్, హార్డ్‌వేర్ వ్యాపారులు కొత్త వేణురెడ్డి, అల్లాడి ఆంజనేయులు, మేరుగు కిరణ్, బొమ్మకంటి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• జానపద కళలను కాపాడుకోవాలి

వేములవాడఅర్బన్: వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ కార్యాలయంలో ప్రపంచ జానపద దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడారు. జానపద కళలను కాపాడుకోవడం అందరి బాధ్యతన్నారు. కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు తదితరులు ఉన్నారు.

• చిరంజీవికి బర్త్ డే విషెస్ తెలిపిన శ్రీకాంత్



సిరిసిల్ల: మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా సిరిసిల్లకు చెందిన ప్రముఖ వ్యాపారి పుల్లూరి శ్రీకాంత్ చిరంజీవి కలిశారు. హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మానించారు.

• అధిక దిగుబడులు సాధించాలి

ఎల్లారెడ్డిపేట: రైతులు ఆధునిక సేద్యంవైపు అడుగులు వేసి అధిక దిగుబడులు సాధించాలని ఏఈవో సాయివైష్ణవి, జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. మండలంలోని హరిదాస్‌నగర్, వెంకటాపూర్‌లో ఆధునిక సేద్యంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు సేద్యంలోని మెలకువలపై వివరించారు. పార్థినియం(వయ్యారిభామ) నష్టాలు, నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్రావణ్, గోపిచంద్, మహేశ్, ప్రత్విష్, భరత్, రైతులు పాల్గొన్నారు.

• విద్యుత్ బకాయిలు చెల్లించండి

ఇల్లంతకుంట: మండలంలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని సెస్ అధికారులు శుక్రవారం ఆటోలో ప్రచారం నిర్వహించారు. మండలంలో గృహ, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక, బకాయిలు రూ.14 కోట్ల 89 లక్షలు రావాల్సి ఉందని సెస్ ఏఈ నగేశ్ తెలిపారు. బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తామని పేర్కొన్నారు.

• యువతి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన గోస్కె అంజలి (22) శుక్రవారం అదృశ్యమైంది. ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. అంజలి డిగ్రీ పూర్తిచేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుంది. తల్లి సిరిసిల్లకు వెళ్లి వచ్చేసరి కి ఇంట్లో కనిపించలేదు. బంధువులు, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. అంజలి తండ్రి కృష్ణహరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• మొక్కలు నాటి సంరక్షించాలి

ఎల్లారెడ్డిపేట: ప్రతీఒక్కరు మొక్కలునాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో సత్తయ్య అన్నారు. మండలకేంద్రంలోని రైతు భాస్కర్ పొలంలో శుక్రవారం అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవో ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గంట అంజాగౌడ్, గుర్రపు రాములు, గంట వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

• సన్మానం

ముస్తాబాద్: కొండాపూర్‌కు చెందిన చిగురు ఆది మలన్‌బాబా గల్ఫ్‌లో సైంటిస్టుగా పనిచేస్తున్నారు. ప్రాథమిక విద్యను కొండాపూర్, గూడెం గ్రామాల్లో చేసిన ఆది మలన్‌బాబా శాస్త్రవేత్తగా ఎదిగారని బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశ్, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు అంజాగౌడ్, నాగేశ్వర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మినీ జాబ్ మేళా

సిరిసిల్ల: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు శనివారం మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి నీల రాఘవేందర్ శుక్రవారం తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎంప్లాయిమెంట్ ఎక్సేంజి ఆఫీస్‌లో జాబ్‌మేళా జరుగుతుందన్నారు. జిల్లాలో ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వేతనంతో కూడిన ఉపాధి కల్పించే ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలోని ఆసక్తి, అర్హతగల యువతీ, యువకులు బయోడేటా, సర్టిఫికెట్స్‌తో శని వారం ఉదయం 11 గంటలకు జాబ్‌మేళాకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 97003 02582, 98853 46768 నంబర్లలో సంప్రదించాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు ప్రదానం చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు శారీరక దృఢత్వం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలోని నిర్మల పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మండల విద్యాధికారి సదానందం, ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, అమీద్, తదితరులు ఉన్నారు.

వెంకట రామారెడ్డికి నివాళి



సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లారెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతిని నిర్వహించారు. జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో పేద రెడ్డి బిడ్డలకు సహాయ సహకారాలు అందించారని, అందరికీ విద్య వసతి ఉండాలని విద్యాలయాలు, వసతి గృహాలను స్థాపించిన మొట్టమొదటి వ్యక్తి రాజా రామారెడ్డి అన్నారు. ఇక్కడ జిల్లా రెడ్డి సంఘం ప్రతినిధులు ఎడమల తిరుమలరెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, ఏమిరెడ్డి కనకారెడ్డి, ఏడుమల హనుమంతరెడ్డి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, కంకణాల శ్రీనివాస్‌రెడ్డి, కంది భాస్కర్‌రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, తంగళ్లపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి, ప్రతినిధులు తదితరులు నివాళి అర్పించారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో రాజా బహదూర్ వెంకటరామారెడ్డి జయంతిని నిర్వహించారు. తంగళ్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎడమల బాల్‌రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, హనుమంత రెడ్డి, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో రెడ్డి ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేసన్(రేపా), నేవూరి (మాలీస్) పటేండ్ల సంఘం ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతిని నిర్వహించారు. రేపా ప్రతినిధులు మోతే దేవిరెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, మోతే మల్లారెడ్డి, కోల బాపురెడ్డి, లింగారెడ్డి, రావుల ఎల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సాధు మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు

తంగళ్లపల్లి: మండలకేంద్రానికి చెందిన కూకట్ల రాజవ్వ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతుండగా బతికుండగానే శ్మశానవాటికలో ఉంచారు. స్పందించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మండలంలోని ఓబులాపూర్ అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అనారోగ్యంతో గురువారం మృతిచెందగా అంత్యక్రియలు నిర్వహించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



చందుర్తి : అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇల్లంతకుంట: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మండపాల నిర్వాహకుల నిబంధనలు పాటించాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సై సిరిసిల్ల అశోక్, ఏఎస్ఐ బాల్‌రెడ్డి, పలు గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చందుర్తి: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చందుర్తి సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో అన్ని గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మండపాలను ఏర్పాటు చేసుకునే వారు పోలీసు శాఖ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. విగ్రహాలు తరలించేటప్పుడు తప్పనిసరిగా సెస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్‌స్టేషన్ నెంబర్లు, అధికారుల పేర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల్లో సౌండ్ సిస్టంలను పరిస్థితుల్లోనూ ఉపయోగించవద్దన్నారు. ఎస్సై రమేశ్, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధి పనుల జాతర'తో గ్రామాల అభివృద్ధి



గంభీరావుపేట: పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



చందుర్తి : సనుగులలో పశువుల పాకకు భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో



వేములవాడరూరల్: వెంకటాంపల్లిలో ...

తంగళ్లపల్లి: పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ ద్వారా మండలకేంద్రంలో రూ.80 వేలతో నిర్మించిన పశువుల షెడ్డు, పద్మనగర్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, మండెపల్లిలో రూ.5లక్షలతో నిర్మించనున్న పబ్లిక్ టాయ్‌లెట్స్ కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ భూమిపూజ చేశారు. ఉపాధి హామీ పనుల జాతరతో గ్రామాల అభివృద్ధి చెందుతాయన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని, భూపతి, పాల్గొన్నారు.

ముస్తాబాద్: కొండాపూర్‌లో పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ముస్తాబాద్, కొండాపూర్‌లో పనులు చేపట్టామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, ఎంపీడీవో లచ్చాలు, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, దేవిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర, హరిదాస్‌నగర్, రాచర్లగుండారంలోసీసీరోడ్ల నిర్మాణాలకు గ్రామ ప్రత్యేకాధికారులు శంకుస్థాపనలు చేశారు. మూడు గ్రామాల్లో రూ. 30 లక్షల వ్యయంతో సీసీరోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నట్లు పీఆర్ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. ప్రత్యేకాధికారులు రాజు, కృష్ణహరి, రాజశేఖర్, కార్యదర్శి రమేష్, దేవరాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రాచర్లగొల్లపల్లిలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన పశువుల పాకను ప్రత్యేకాధికారి మురళీకృష్ణ ప్రారంభించారు.

గంభీరావుపేట: ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమం మండలంలో నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, ఎంపీడీవో రాజేందర్, ఏపీఎం సుదర్శన్, ఏపీవో అరుణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ముస్కాన్‌పేటలో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రసాద్ ప్రారంభించారు. ఎంపీడీవో శశికళ, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో చంద్రయ్య, గుడిసె ఐలయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు మండల భాస్కర్‌రెడ్డి, తదితరులున్నారు.

వేములవాడరూరల్: వెంకటాంపల్లిలో స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ అబుబాకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ మనీష, ఫీల్డ్ ఆఫీసర్లతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించి అవెన్యూ ప్లాంటేషన్ పనులు ప్రారంభించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

చందుర్తి: మండలంలోని అన్నిగ్రామాల్లో ఉపాధి హామీ జాతర పనులను మండలస్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది ప్రారంభించారు. సనుగులలో పశువుల పాక, రామన్నపేటలో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రాధ, ఎంపీవో ప్రదీప్‌కుమార్, ఏపీవో రాజయ్య ప్రారంభించారు. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు తదితరులున్నారు.

వీర్నపల్లి: మండలంలో చేపట్టిన పనుల జాతర -2025 కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, మండల ప్రత్యేకాధికారి రాందాస్ నాయక్ ప్రారంభించారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఏపీవో శ్రీహరి, తదితరులు హాజరయ్యారు.

పేద విద్యార్థులకు విద్య దూరం



మాట్లాడుతున్న రంజిత్

సిరిసిల్లటౌన్: కేంద్రంలోని బీజేపీ విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అంగూరి రంజిత్ విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి వ్యతిరేక విధానాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడంతో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై, పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగాన్ని పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి తీసుకుని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు బుర్ర రవితేజ గౌడ్, ఎర్రవెల్లి నాగరాజు, మల్లారపు అరుణ్, మల్లారపు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస పూజలు



గంభీరావుపేట: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా గంభీరావుపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీరాజరాజేశ్వరిదేవి (నాయకమ్మ)అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం సంఘ సభ్యులు అన్నదానం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, మండల అధ్యక్షుడు మేకార్తి భిక్షపతి, రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణ కార్యదర్శి కూర సురేశ్, ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, మాజీ జెడ్పీటీసీ విజయ, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.





వరలక్ష్మీ నమోస్తుతి

సిరిసిల్లటౌన్: శ్రావణమాసం చివరి శుక్రవారం నేపథ్యంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో అర్చకులు గోశికొండ హన్మంతు, శ్రీకాంత్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు చేశారు. సంతోషిమాత, విద్యానగర్ అభయాంజనేయస్వామి ఆలయాల్లో సామూహిక సహస్ర నామార్చనలు నిర్వహించారు.

పూజలు

ఇల్లంతకుంట: మండలంలోని రేపాకలో నరసింహస్వామి ఆలయంలో కూలిన శిథిలాలు తొలగించేందుకు అర్చకులతో ఆలయ ఈవో మారుతీ రావు పూజలు చేయించారు. మూడు నెలల క్రితం ఆలయ పైకప్పు కూలింది. శిథిలాలు తొలగించి పునర్నిర్మాణం కోసం గ్రామస్తులు శిథిలాలు తొలగిస్తున్నారు.